మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
TGBIL/25/A0512
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం
28 జూలై 2026
పేజీలు : 4
@mvaartanews
www.mivaartanews.com

# సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ సెంటర్ ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు.





**ఖమ్మం మధిర జూలై 27 మీ వార్త ప్రతినిధి:**

మధిర లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు పోషకాహార అల్పాహారం అందించే సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ను రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా అల్పాహార కార్యక్రమం భవిష్యత్ లో దిగ్విజయంగా ముందుకు సాగాలని జరిపించిన నృసింహ మహా యాగంలో పాల్గొన్న అనంతరం సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ను డిప్యూటీ సీఎం ప్రారంభించారు. విద్యార్థులకు అల్పాహారంతో పాటుగా అందించే మిల్క్ యూనిట్ ను ప్రారంభించారు. అల్పాహారం తయారు చేసే యంత్రాలను, కూరగాయలాంజ్ శుద్ధిచేసే మెషీనరీని, ఇతర అన్ని రకాల ఏర్పాట్లను ఆయన దగ్గరుండి పరిశీలించారు. విద్యార్థులతో కలిసి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అల్పాహారం చేశారు. ఇడ్లి, పొంగల్, ఉప్మా, పూరీ, రాగి ఇడ్లి, ఇతర వంటకాలను ఆయన రుచి చూసారు. అల్పాహారం సమయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విద్యార్థులకు ఇడ్లిలు, ఇతర వంటకాలను వడ్డించారు. భట్టి విక్రమార్క వడ్డించే సమయంలో ఆయనతో మాట్లాడేందుకు,చేయిని కలిపేందుకు విద్యార్థులు ఎంతో ఉత్సాహాన్ని చూపారు. అనంతరం వివిధ పాఠశాలలకు అల్పాహారాన్ని అందించే వాహనాలను ఉప ముఖ్యమంత్రి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. సభ ప్రారంభంలో తెలంగాణ రాష్ట్ర గీతాన్ని విద్యార్థులంతా ముక్తకంఠంతో పాడడంతో సభ వాతావరణం ఉద్వేగంగా, ఉత్సాహంగా మారింది. వేదిక మీదున్న ఉప ముఖ్యమంత్రి చిన్నారుల ఉత్సహాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

# ఐఎన్టియుసి కోర్ కమిటీ సమావేశం.

## - హాజరైన ఉప ప్రధాన కార్యదర్శి తీగల క్రాంతి కుమార్.

**సత్తుపల్లి జూలై 27 మీవార్త అర్ సి:** తెలంగాణ రాష్ట్రం మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ , ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ అధ్యక్షతన గోదావరిఖనిలో సోమవారం సింగరేణి ప్రస్తుత పరిస్థితులు, నూతన బొగ్గు గనుల సాధన, పెండింగ్ హామీల అమలు, 12వ జెబిసిసిఐ వేజ్ బోర్డు ఏర్పాటు అంశాలపై కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ నాయకులు ఐఎన్టీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి తీగల క్రాంతి కుమార్, సింగరేణి 12 ఏరియాలో వైస్ ప్రెసిడెంట్లు, కోర్ కమిటీ సభ్యులు హాజరయ్యారు. సమావేశంలో సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మరిన్ని బొగ్గు బ్లాకులను సాధించేందుకు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. అలాగే కార్మికుల దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని 12వ జేబీసీసీఐ వేజ్ బోర్డును తక్షణమే ఏర్పాటు చేసి వేతన సవరణ ప్రక్రియను ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలని తీర్మానించారు. అదేవిధంగా కార్మికులకు సంబంధించిన పెండింగ్ హామీల అమలు , ఆదాయప్పన్ను రాయితీ, సొంత ఇంటి పథకం అమలు, మారుపేర్లు మరియు విజిలెన్స్‌కు సంబంధించిన సమస్యల పరిష్కారం, నూతన బొగ్గు గనుల కేటాయింపు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. సింగరేణి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించడం, సంస్థ విస్తరణ, ఉద్యోగ అవకాశాల కల్పన, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, కార్మిక సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం, గనుల్లో భద్రతా ప్రమాణాల మెరుగుదల తదితర అంశాలపై కూడా విస్తృతంగా చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. అలాగే యూనియన్ కార్యకర్తలకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం, హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహాసభలకు సంబంధించిన కార్యాచరణను రూపొందించడం, అన్ని ఏరియాల్లో అవగాహన సమావేశాలు నిర్వహించడం,





ప్రజాప్రతినిధులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి కార్మికుల సమస్యలను తీసుకెళ్లడం వంటి పలు కీలక అంశాలపై పూర్ కమిటీలో చర్చించారని తెలియజేశారు. కోర్ కమిటీ సబ్యులు త్యాగరాజన్, ఆల్బర్ట్, రజాక్, పితాంబర్రావు, కృష్ణంరాజు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్నాం: ఎమ్మెల్యే జారె.

**ములకలపల్లి జూలై 27**
**మీ వార్తా ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:**

అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ ములకలపల్లి మండలంలోని చాపరాలపల్లి, కుమ్మరిపాడు, గుట్టగూడెం పంచాయితీ పరిధిలోని మామిళ్లగూడెం మరియు ములకలపల్లి గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు.
ఈ సందర్భంగా రూ. 46 లక్షల నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి, సంక్షేమ పనులను ప్రారంభించడంతో పాటు నూతన పనులకు శంకుస్థాపనలు నిర్వహించారు. అదేవిధంగా సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. అనంతరం చాపరాలపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అలాగే మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం లబ్ధిదారులు బొల్లెపూగు సిసింద్రీ, గద్దల సంధ్య, కొంద్రు నాగమణి, సిద్దెల సంధ్యల ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి గృహప్రవేశాలు చేయించారు.
అదేవిధంగా కుమ్మరిపాడు గ్రామంలో పేదల కలల సౌధాలైన 6 ఇందిరమ్మ ఇళ్లను (లబ్ధిదారులు పడ్డం నాగమణి, పడ్డం కృష్ణవేణి, పడ్డం రాణి, పడ్డం ఉమారాణి, పడ్డం రమిత, నన్నపనేని మాణికుమారి) ఎమ్మెల్యే ఘనంగా ప్రారంభించారు. గుట్టగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన, ప్రహరీ గోడ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. అలాగే మామిళ్లగూడెం గ్రామంలో లబ్ధిదారు సడియం కుమారి ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.
అనంతరం ములకలపల్లి రైతు వేదిక వద్ద నిరుపేదల ఆరోగ్య భద్రతే ధ్యేయంగా రూ. 5,33,500 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అందించే నిధులను సమర్థవంతంగా వినియోగించి గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న పేద ప్రజలను ఆదుకోవడానికి సీఎంఆర్ఎఫ్ నిధులు ఎంతో దోహదపడతాయన్నారు. అభివృద్ధి పనులు ప్రజలకు అనుకూలంగా ఉండేలా ప్రణాళికాబద్ధంగా





చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాహిర్ , మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి , మాజీ సర్పంచ్ కారం సుధీర్ , సర్ మండల ఇంచార్జ్ మద్దిశెట్టి సత్యప్రసాద్ ,ములకలపల్లి సర్పంచ చంద్ర లేఖ,పాలకుర్తి రత్నం జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్,సీనియర్ కాంగ్రెస్ నాయుకులు పేటేటి నరసింహారావు , అమర్నాథ్, కరుటూరి కృష్ణ యూత్ కాంగ్రెస్ నాయకులు సుమిత్, సర్ కోఆర్డినేటర్ సురభి రాజేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు రవి, బూరుగుపల్లి పద్మశ్రీ బి బ్లాక్ మహిళ అధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిమానులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ మహిళా కాంగ్రెస్ నేత మంజుల జన్మదిన వేడుకలు.



**కారేపల్లి జులై 27 మీ వార్త ప్రతినిధి:**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మాజీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల జన్మదిన వేడుకలు సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేతలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ మణియర్ ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల పుట్టినరోజుని పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్న ఆమె మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్య రంజిత్ కుమార్, సర్పంచ్ పొడుగు పెంటయ్య,ఉప సర్పంచ్ తాటి రామారావు,ఆత్మ కమిటీ డైరెక్టర్ గుండ్ల జగన్నాథం, బిసి సెల్ అధ్యక్షుడు బోళ్ల రమేష్, మాజీ సొసైటీ డైరెక్టర్ ఆదేర్ల రాములు,మైనార్టీ సభ్యులు సెల్ తాజుద్దీన్, మాజీ కోఆప్షన్ హనీఫ్,మైనారిటీ జిల్లా నాయకులు మజీద్ పాషా,గ్రామ శాఖ అధ్యక్షుడు చాగంటి చిన్న వెంకటేశ్వర్లు, తుడుం దెబ్బ జిల్లా నాయకులు కురుసం సత్యనారాయణ, వైరా సోషల్ మీడియా కన్వీనర్ కనకం పవన్ కళ్యాణ్, సన్నీ, వేమూరి తామస్ తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో వివో ఏ బిల్డింగు కు స్థలం

**- స్థల దాన పత్రం సర్పంచు పాలకవర్గానికి అందజేత.**

**కారేపల్లి జూలై 27 మీ వార్త ప్రతినిధి:**



ఐకెపి నూతన బిల్డింగ్ ఏర్పాటుకు దాతలు సహకారంతో స్థలానికి సంబంధించి దాన పత్రాన్ని గ్రామపంచాయతీ సర్పంచ్ పాలకవర్గానికి అందజేశారు. సింగరేణి మండలంపాత కమలాపురం గ్రామపంచాయతీలోని ఐకెపి బిల్డింగ్ కు కోటి సత్యనారాయణ కోటి శ్రీనివాసరావు స్థల దాత పత్రము సర్పంచ్ బానోతు స్వాతి పాలకవర్గానికి పంచాయతీ కార్యాలయంలో సోమవారం ఇచ్చారు.
ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ స్వగ్రామంలో మహిళల సంక్షేమం వివో ఏ బిల్డింగుకు స్థలం అందజేయడం సంతోషకరంగా ఉందన్నారు. గ్రామ అభివృద్ధికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుగులోతు మంగ్య నాయక్, ఉప సర్పంచ్ తేజావత్ శ్రీను, ఒకటో వార్డు విజయ, ఆరో వార్డు కోడిమళ్ళ అనూష, పంచాయతీ కార్యదర్శి హాత్కర్ పార్వతి, జీపీఓ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆరుతడి పంటలు, పంట కుంటలు పై అవగాహన కార్యక్రమం.



**సత్తుపల్లి జులై 27 మీ వార్త ఆర్ సి:** సత్తుపల్లిమండల పరిధిలోని చెరుకుపల్లి, గంగారం, రామ నగరం, యాతలకుంట మరియు కిష్టాపురం గ్రామాలలో రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో సాగు చేయవలసిన ఆరుతడి పంటలు, వ్యవసాయ కుంటల గురించి ఇతర శాఖల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఎల్ నినో ప్రభావం వలన వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు నీటి అవసరం తక్కువగా ఉన్న పెసర, మినుము, కంది, నువ్వులు, జొన్నలు వంటి పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని వ్యవసాయ అధికారులు రైతులకు సూచించారు. బోర్లు ఉన్న రైతులు మొత్తం విస్తీర్ణంలో 50 శాతం మాత్రమే సాగు చేసుకోవాలని తెలిపారు. అదే విధంగా పంట కుంటలు నిర్మాణం చేపట్టడం వల్ల రైతులకు ఏ విధంగా మేలు జరుగుతుందో వివరించారు.
ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, వ్యవసాయ విస్తరణ అధికారులు ఆశాజ్యోతి, నరేష్, అనూష, సాయి వాసంతి, ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పరాభవ నామ సంవత్సరం తిది త్రయోదశి 27 సోమవారం మొక్కులు సమర్పణ.



**సత్తుపల్లి జులై 27మీ వార్త అర్ సి:** పెనుబల్లి మండలం నీలాద్రి నందలి శ్రీ నీలాద్రిశ్వర స్వామి వారి దేవస్థానం, దేవాదాయ శాఖ, నందు పరాభవ నామ సంవత్సరం తిది త్రయోదశి 27.07.2026 సోమవారం పురస్కరించుకుని ఉదయానే భక్తులు మొక్కులు. తీర్చుకుని కోనేటి స్నానమాచరించి స్వామివారి అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్య లో స్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించినారు.

## ఇంకుడు గుంతల నిర్మాణంకు ముగ్గులు పోయించిన సర్పంచ్ పగడాల.



**దమ్మపేట జూలై 27 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** దమ్మపేట గ్రామ పంచాయతీ పరిధిలో 200 ఇంకుడు గుంతల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్న సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు సోమవారం 13వ వార్డు సభ్యులు చాట్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మల్లారం కాలనీలో ఇంకుడు గుంతల నిర్మాణాలకు సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్ తో ముగ్గు పోయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీటిని అవసరమైన వరకు వాడి, వృథా చేయకుండా, వాడిన నీరుని, వర్షపు నీరుని వ్యర్థంగా పోకుండా భూమిలోకి ఇంకేలా ఇంకుడు గుంతను ఏర్పాటు చేసి భూగర్భ జల మట్టాన్ని ప్రతీ ఒక్కరూ పెంచడానికి కృషి చేయాలి అన్నారు. తద్వారా పర్యావరణం, భవిష్యత్ తరాలను సంరక్షించిన వాళ్ళు అవుతాం అన్నారు. నీటి సంరక్షణ కోసం సాధారణ ఇళ్ల వద్ద ఇంకుడు గుంత నిర్మాణం చేసుకునేవారికి రూ. 6,000 వరకు అంచనా వ్యయం కింద ప్రభుత్వం చెల్లిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పానుగంటి లక్ష్మణ్ గౌడ్, చిన్నశెట్టి ముక్తేశ్వరరావు, గొల్లపల్లి వెంకటేష్, పగడాల గోపి తదితరులు ఉన్నారు.

## భద్రాచలం నియోజకవర్గంలోని చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం మండలాల బి ఎల్ ఏ అత్యవసర సమావేశం.



**భద్రాచలం జులై 27 మన మీ వార్త:** భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం మండలాలకు చెందిన బూత్ లెవల్ ఏజెంట్లు (బి ఎల్ ఏ) ల అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, ఆగస్టు 3వ తేదీ వరకు కేవలం ఎనిమిది రోజుల సమయం మాత్రమే మిగిలి ఉందని, ప్రతి బి ఎల్ ఎ ఒక సైనికుడిలా బాధ్యతతో పనిచేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. బూత్ స్థాయిలో పార్టీ కార్యకలాపాలను వేగవంతం చేసి, ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాలకు చెందిన బి ఎల్ ఏ లు, జిల్లా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- కామేపల్లి తాసిల్దార్ కె వి శ్రీనివాసరావు.



**కామేపల్లి జూలై 27 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కొరకు ప్రతి సోమవారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ కేవీ శ్రీనివాసరావు కోరా రు. కార్యక్రమంలో అన్ని శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి గుగులోత్ వెంకట్, మండల పశువైద్యాధికారి డాక్టర్ జి.నాగులు, ఏపీఎం వెంకటరామారావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ పి.లక్ష్మి, ఆర్ డబ్ల్యు ఎస్ వర్క్ ఇన్స్పెక్టర్ అంజం రాజు, ట్రాన్స్ కో లైన్మెన్ ముడిక శ్రీనివాస్, పి హెచ్ ఎన్ స్వర్ణమార్తా భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు గా ఎన్నికైన ఇట్ట శ్రీనివాస్ ను అభినందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య.



**కామేపల్లి జూలై 27 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు గా ఎన్నికైన కొత్త లింగాల సర్పంచ్ ఇట్ట శ్రీనివాస్ ను సోమవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అభినందించారు. శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఎమ్మెల్యే ఆయనకు శాలువా కప్పి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ల సంఘ అభివృద్ధికి, పంచాయితీల అభ్యున్నతికి, ప్రజా సమ స్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొనకంచి నాగేశ్వరరావు, నల్లమోతు వెంకట నరసయ్య, తోటకూరి శ్రీనివాసరావు, హెచ్చు బ్రహ్మం, బొందల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలి.

- అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ.
- జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశంలో అధికారులకు ఆదేశాలు.

**ఖమ్మం జూలై 27 మీ వార్త ప్రతినిధి:**

క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం-2010 ప్రకారం వైద్య సంస్థల నమోదు, పునరుద్ధరణ ప్రక్రియలో నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ పాల్గొని జిల్లా లోని వైద్య సంస్థల రిజిస్ట్రేషన్, పునరుద్ధరణ, నిబంధనల అమలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ వైద్య సంస్థలకు రిజిస్ట్రేషన్ లేదా రెన్యువల్ మంజూరు చేసే ముందు ప్రతి ఆసుపత్రిని క్షేత్రస్థాయిలో పూర్తి స్థాయిలో తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టంలోని అన్ని నిబంధనలు తప్పనిసరిగా అమలవుతున్నాయో లేదో పరిశీలించాలని, తనిఖీల్లో ఏవైనా లోపాలు గుర్తించినట్లయితే సంబంధిత ఆసుపత్రి యాజమాన్యానికి నోటీసులు జారీ చేసి, నిర్దిష్ట గడువులోగా వాటిని సరిదిద్దేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. లోపాలను సరిచేయని వైద్య సంస్థలకు రెన్యువల్ మంజూరు చేయ రాదని స్పష్టం చేశారు. ప్రతి వైద్య సంస్థలో రోగులు, వారి సహాయకుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని పార్కింగ్ సౌకర్యం తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నోటీసులు అందుకున్న వైద్య సంస్థలు లోపాలను సరిదిద్దిన అనంతరం కరెక్షన్ రిపోర్టులను సంబంధిత అధికారులకు సమర్పించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీలు), ఉప ఆరోగ్య కేంద్రాల్లో అత్యవసర మరమ్మతులు చేపట్టేందుకు అవసరమైన సామగ్రి, పనుల అంచనాలను సిద్ధం చేసి వెంటనే సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లాలోని వైద్య సంస్థల రిజిస్ట్రేషన్ స్థితిగతులను అధికారులు వివరించారు. జిల్లాలో ఆయుష్ కేంద్రాలు, డయాగ్నస్టిక్ సెంటర్లు, ఆసుపత్రులు, క్లినిక్‌లు, దంత వైద్యశాలలు కలిపి మొత్తం 689 వైద్య సంస్థలు నమోదు కాగా, వాటిలో 595 యాక్టివ్, 94 ఇన్‌యాక్టివ్ గా ఉన్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 47 ప్రొవిజనల్ సర్టిఫికెట్లు జారీ చేయగా, 9 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, అలాగే 25 శాశ్వత సర్టిఫికెట్లు జారీ చేయగా, 4 దరఖాస్తులు తిరస్కరించబడి, 21 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని, మరో 12 దరఖాస్తులు ట్రాఫిక్ క్లియరెన్స్ కోసం పోలీసు శాఖ వద్ద, 12 దరఖాస్తులు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ (డీఎంహెచ్‌ఓ) వద్ద పెండింగ్‌లో ఉన్నట్లు సమావేశంలో వివరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎల్. వేణుగోపాల్ రెడ్డి, ఐఎంఏ ప్రెసిడెంట్, ఏసిపి, తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్, డిప్యూటీ డిఎంహెచ్ఓ., కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# స్నిగ్ధారెడ్డి బాలసాహిత్య పురస్కారాన్ని అందుకున్న పోతురాజు.

**సత్తుపల్లి జులై 27 మీ వార్త అర్ సి:**

తెలుగు సాహితీ వనం తొమ్మిదవ వార్షిక మహోత్సవం సందర్భంగా హైదరాబాదు రవీంద్రభారతిలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో స్నిగ్ధారెడ్డి బాల సాహిత్య పురస్కారాన్ని సత్తుపల్లి బాల సాహిత్య రచయిత ఆవుల పోతురాజు స్వీకరించారు. తెలుగు సాహితీ వనం నిర్వాహకులు శాంతికృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్తలు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి,డాక్టర్ అంపశయ్య నవీన్, డాక్టర్,పెద్దింటి అశోక్ కుమార్ తదితరుల సమక్షంలో ఈ పురస్కారాన్ని నిర్వాహకులు అందచేశారు. పేద కుటుంబంలో జన్మించి చదువుతో పాటు బాల సాహిత్యంలో పోతురాజు చేస్తున్న కృషికి అతిథులు ప్రశంసలు అందచేశారు.

**పన్నెండు వేల రూపాయల సహాయం.**

నిరుపేద వర్గానికి చెందిన పోతురాజు చదువు నిమిత్తం వేదిక నుండి పన్నెండు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అతిథులు అందచేశారు. పోతురాజు ప్రతిభను గుర్తించి సాహిత్య రచనకు ప్రోత్సహించిన తెలుగు ఉపాధ్యాయిని రమాదేవి వెంకటాచార్యులును ఈ సందర్భంగా అభినందించారు. అభినందనల వెల్లువ రవీంద్రభారతిలో ఆవుల పోతురాజు స్నిగ్ధారెడ్డి సాహిత్య పురస్కారాన్ని స్వీకరించిన సందర్భంగా సత్తుపల్లి లోని పలు సంస్థలు ప్రముఖులు ప్రశంసలు అందచేసారు. సత్తుపల్లి శాసన సభ్యురాలు రాగమయి, ఆషా స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, గార్లపాటి- బొల్లేపల్లి ట్రస్ట్ నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు, సృజన నిర్వాహకులు వాసు, ఆడమ్స్, నాగేశ్వరరావు, అయ్యదేవర శేషగిరి, మాదిరాజు మాలతి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు కేశవరెడ్డి, ప్రకాశరావు, రామిశెట్టి సుబ్బారావు, డి.కృష్ణయ్య, నర్సయ్య, బూరుగు దాసు తదితరులు ప్రశంసలు అందచేసిన వారిలో ఉన్నారు.




# రహమత్ పాష పుట్టినరోజు సందర్భంగా మహా రక్తదాన శిబిరం

- కమల్ మిత్ర ఫార్మసి లో రక్త దాన శిబిరం.
- రక్తదాన శిఖరం ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్.

**సత్తుపల్లి జులై 27 మీ వార్త అర్ సి:**

సత్తుపల్లి పట్టణం లో కమల్ మిత్ర ఫార్మసి, కమల్ మిత్ర మోటర్స్, ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కమల్ మిత్ర ఫార్మసీ అధినేత రహమత్ పాష పుట్టినరోజు సందర్భంగా మహా రక్త దాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమం సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ్యురాలు మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మట్టా రాగమయి మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం ఎంతో గొప్పదో, రక్తదానం కూడా అంతకుమించిందని, ప్రతి ఒక్కరూ కనీసం ఆరు నెలలకు ఒకసారి అయినా రక్తదానం చేయడం వల్ల ఒకరి ప్రాణాన్ని కాపాడిన వారు అవుతారని, రక్తం ఇచ్చిన వారికి కొత్త రక్తం వచ్చి ఆరోగ్యంగా ఉంటారు



అని,రహమత్ పాష దేవుడి ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండి ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని, ఇంతటి మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మీ అందరికీ మా తరపున,ప్రజల తరపున ధన్యవాదాలు అని తెలియజేశారు,తదుపరి కమల్ మిత్ర ఫార్మసీ అధినేత రహమత్ పాష మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్భంగా ప్రత్యక్షంగా, సోషల్ మీడియా ద్వారా, చరవాణి ద్వారా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని, రక్తదాన శిబిరం గురించి తెలియజేసిన వెంటనే శిబిరానికి వచ్చి



రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని, నాకు సహకరిస్తున్న నా భార్య అబిద్నాపార్విన్ కి ,నా కుటుంబ సభ్యులకు, మా అభిమానులకు ఎప్పటికీ రుణపడి ఉంటామని. మీ అందరికీ ధన్యవాదాలు అని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ఖమ్మం వారు, షేక్ అబ్దుల్ రహీం, సురేష్ నారాయణ సత్తుపల్లి ఏరియా హాస్పిటల్ వారు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కొత్తూరు వైస్ ప్రెసిడెంట్ రామ్మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తుంబూరు దయాకర్ రెడ్డిని కలిసిన ఇట్ట శ్రీనివాస్

**కామేపల్లి జూలై 27 మీ వార్త ప్రతినిధి:**

కామేపల్లి మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన ఇట్ట శ్రీనివాస్ సో మవారం తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయా కర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి శ్రీనివాస్ కు శాలువా కప్పి అభినందించారు. మిఠాయి తినిపించి శు భాకాంక్షలు తెలిపారు. సంఘ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గింజల న రసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీలు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్, తాళ్లగూడెం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లమోతు వెంకట నరసయ్య, కొత్త లింగాల కాంగ్రెస్ నాయకులు తోటకూరి శ్రీనివాసరావు, కొనకంచి నాగేశ్వరరావు, ఉండాడి రాములు, హెచ్చు బ్రహ్మం, బొందల వెంకటేశ్వ ర్లు తదితరులు పాల్గొన్నారు.



# విశ్వశాంతి విద్యాలయంలో విద్యార్థి ఎన్నికలు.






– ఎన్నికల ప్రక్రియపై విద్యార్థులకు అవగాహన.

**సత్తుపల్లి జులై 27 మీ వార్త టౌన్ రిపోర్టర్:** భారతదేశ ఎన్నికల విధానం, ప్రజాస్వామ్య విలువలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు విశ్వశాంతి విద్యాలయంలో శనివారం విద్యార్థి నాయకుల ఎన్నికలను రహస్య బ్యాలెట్ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల షెడ్యూల్ విడుదల, నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, నామినేషన్ల ఉపసంహరణ, ఎన్నికల ప్రచారం, అభ్యర్థులకు బ్యాలెట్ గుర్తుల కేటాయింపు, రహస్య బ్యాలెట్ ద్వారా పోలింగ్ నిర్వహణ, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన, ఎన్నికైన ప్రతినిధులతో ప్రమాణ స్వీకారం చేయించడం, నియామక పత్రాలు అందజేయడం వంటి ఎన్నికల ప్రక్రియలోని ప్రతి దశను విద్యార్థులకు ప్రత్యక్షంగా వివరించారు. తొమ్మిదో తరగతి విద్యార్థులు నిర్వహించిన ఈ ఎన్నికలను పాఠశాలలోని ఇతర తరగతుల విద్యార్థులు ఆసక్తిగా వీక్షించి ఎన్నికల విధానంపై అవగాహన పెంపొందించుకున్నారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా తమ ఓటు హక్కును వినియోగించి కార్యక్రమాన్ని మరింత ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ ఎన్నికల్లో హెడ్ బాయ్‌గా ఓం సాయి, హెడ్ గర్ల్‌గా వెన్నెల, డిప్యూటీ హెడ్ బాయ్‌గా ఇమ్రాన్, డిప్యూటీ హెడ్ గర్ల్‌గా అపూర్వ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ, విద్యార్థుల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన పౌరసత్వం పెంపొందించడమే ఈ ఎన్నికల నిర్వహణ ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

# ప్రజా ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం.

– జైల్ భరోను జయప్రదం చేయండి సిపిఎం నేతనున్న

**కారేపల్లి జులై 27 మీ వార్త ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రజా ఉద్యమాలతోనే సాధ్యపడుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మున్నా నాగేశ్వరరావు అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో సోమవారం సిపిఎం మండల కమిటీ శాఖ కార్యదర్శుల సమావేశం రేగళ్ల మంగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూకార్మిక కర్షక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా ఆగస్టు 10న జరగనున్న జైల్ భరో ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఢిల్లీలో జంతర్ మంతర్ లో జరిగిన విద్యార్థి యువత ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టే విధంగా ప్రజా ఉద్యమాలు జరగాలని అప్పుడే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. స్వాతంత్రోద్యమంలో ఎంతో కీలక పాత్ర పోషించిన క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు కు ఎంతో నష్టం చేస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని అప్పుడే కార్మికుల హక్కులు కాపాడబడతాయని ఎన్నో సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను హక్కులను కార్పోరేట్ల దోపిడీకి కార్మికులను గురి చేయడం దుర్మార్గమని ఇది ప్రజా ప్రభుత్వం కాదని భారత రాజ్యాంగాన్ని అనుసరించి పాలించే చట్టబద్ధ ప్రభుత్వం కాదని విమర్శించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి పేరు మార్చి 125 పని దినాలనే పేరుతో 60 శాతం కేంద్రం 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు అనే పేరుతో ఉపాధి హామీ చట్టాన్ని పథకంగా మార్చి ప్రజల ఉపాధిని దెబ్బతీస్తున్నదని దీనిలో భాగంగా ఎస్సీ ఎస్టీ బీసీ ఇతర పేదలు తీవ్రంగా నష్టపోతారని విమర్శించారు. రైతు నల్ల చట్టాలు తీసుకువచ్చి రైతులు నడ్డి విరిచి వారి పోరాటానికి బెదిరిపోయి క్షమాపణలు చెప్పి నల్ల చట్టాలు రద్దు చేస్తూ చెప్పిన కనీసం మద్దతు ధర చట్టం ఇంతవరకు చేయలేదని ఇది రైతులను మోసం చేయడమేనని అది కాకుండా కొత్తగా రైతుల మోటార్లకు మీటర్లు బిగించి రీఛార్జ్ రూపంలో నీరు వాడుకొని రైతులపై పన్ను భారాలు వేయడానికి విద్యుత్ చట్టాన్ని తెస్తున్నదని ఇది ముమ్మాటికి రైతు నల్ల చట్టాల అమలులో భాగమేనని ఈ సమస్యల వల్ల భారతదేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు తీవ్రంగా నష్టపోతారని ఆ విధానాలను వెనుకకు తీసుకునే విధంగా ఆగస్టు 10న జరగనున్న జైలు భరో కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని మున్న నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం, మండల ఇన్చార్జ్ కొండబోయిన నాగేశ్వరరావు,మండల కార్యదర్శి కే నరేంద్ర, డివిజన్ కమిటీ సభ్యులు సభ్యులు వజ్జా రామారావు, కొండబోయిన ఉమావతి, మండల కమిటీ సభ్యులు ఎండి ఇస్మాయిల్, కేసగాని ఉపేందర్,ముండ్ల ఏకాంబరం ,అజ్మీర్ శోభన్ బాబు, కల్తి రామచంద్రరావు, జి వెంకన్న, సీనియర్ నాయకుడు తుమోజు రామ్మూర్తి, కరపటి సీతారాములు, ఎజురత్నం, శాఖ కార్యదర్శి సురభాక సర్వయ్య, బానోత్ కిషన్, దార్ల బాబు, శేఖర్, మండల సోషల్ మీడియా కన్వీనర్ ధరావత్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఎలి నీ నో ప్రభావం ఎదుర్కునేందుకు ముందస్తు చర్యలు: సర్పంచ్ ఉమా నరేష్.

**కారేపల్లి జూలై 27 మీ వార్త ప్రతినిధి:** వర్షాభావ పరిస్థితులు నెలకొన్న క్రమంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని మాదారం గ్రామ సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ అన్నారు. సింగరేణి మండలం మాదారం గ్రామపంచాయతీ లో ఎలినో ప్రభావం సర్పంచ్ ఉమా నరేష్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఏలినో ప్రభావం కారణంగా జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో సాధారణం కంటే వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. దీంతో భూగర్భ జలాల మట్టం తగ్గిపోయే ప్రమాదం ఉందని, రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ముఖ్యంగా బోరు నీటిపై ఆధారపడే వరి పంటతో పాటు చెరువుల కింద ఉన్న పొలాల్లో కూడా వరి సాగు చేయవద్దని రైతులకు సూచించారు. అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా పెసర, మినుము, కంది, జొన్న, సజ్జ,వంటి తక్కువ నీటి అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. అలాగే రైతులు వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ, వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని, నీటి వనరులను పొదుపుగా వినియోగించాలని కోరారు. ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం చేస్తే పంట నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చని వివరించారు.ప్రత్యనయా పంటలపై రైతులు దృష్టి సాధించాలని తక్కువ నీరు వాతావరణ పరిస్థితులను తట్టుకునే విధంగా పంటలను సాగు చేయాలని అదేవిధంగా నీరు నిల్వ చేయుటకు ఇంకుడు గుంతలు ఉండాలన్నారు. బోర్ల వద్ద ఇంటి వద్ద వ్యవసాయ క్షేత్రాల వద్ద అవసరమైన రైతులు ఏర్పాటు చేసుకోవచ్చని వాటికి సంబంధించిన దరఖాస్తు ఫారం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ విజయ్, ఏఈఓ చంద్రకళ, రైతులు గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## కామేపల్లి రైతు వేదికలో విత్తన మేళా.

– రైతులకు వర్షాభావ పరిస్థితులపై అవగాహన.

– ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలి.

– ఏవో బి.తారా దేవి.




**కామేపల్లి జూలై 27 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి రైతు వేదికలో సోమవారం విత్తన మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి, సర్పంచ్ అజ్మీర బుల్లి, ఎంపీడీవో ధరావత్ సోమలాల్, ఎంపీఓ వి వి ఎస్ శాస్త్రి పాల్గొని రైతులకు వర్షాభావ పరిస్థితులను వివరించారు. ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని కోరారు. ఆరుతడి పంటలు అధిక దిగుబడులకు సోపానాలు అన్నారు. 52 కిలోల పెసర విత్తనాలు రకము ఎం జి జి 385, 52 కిలోల మి నప విత్తనాలు పియూ -31 రకం, నువ్వులు ,ఆముదం విత్తనాలు రైతులకు కొ నుగోలు కోసం అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సదవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. మంగళవారం రైతు వేదికలో నిర్వహించనున్న రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ 100 ఎపిసోడ్ కు హాజరై రైతు నేస్తం, విత్తన మేళా కార్యక్రమాలను హాజరై విజయవంతం చేయాలని ఏవో తారా దేవి కోరారు. ఈ విత్తన మేళా కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కే.శ్రీకాంత్, రైతులు జరుపల ఊద్య, అజ్మీర రమేష్, బోడ మంగ్య తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు పుష్కలంగా కురవాలని పాత లింగాలలో గ్రామ దేవతలకు పూజలు.

– బొడ్రాయికి జలాభిషేకం చేసిన సర్పంచ్ సుజాత, ఉప సర్పంచ్ గోపి, మహిళలు.



**కామేపల్లి జూలై 27 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి మండలం పాత లింగాల గ్రామంలో సోమవారం గ్రామదేవతలకు గ్రామస్తులు పూజలు నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు పండాలని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ సర్పంచ్ కిన్నెర సుజాత, ఉప సర్పంచ్ గోపి, వార్డు సభ్యులు, మహి ళలు, గ్రామ పెద్దలు,రైతులు,స్థానికులు బొడ్రాయికి పూజలు, జలాభిషేకం నిర్వహిం చారు.

## అపర శబరి పోకల దమ్మక్క సేవా యాత్రకు ఐటిడిఏ పిఓ బి.రాహుల్ కు ఆహ్వానము ఏ ఈ ఓ భవానీ రామకృష్ణ.



**భద్రాచలం జులై 27 మన మీ వార్త:** అపర శబరి పోకల దమ్మక్క సేవా యాత్రలో పాల్గొనడానికి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థాన కార్యనిర్వాహణ అధికారి దామోదర్ రావు ఆదేశాల మేరకు ఏ ఈ ఓ భవాని రామకృష్ణ మరియు అర్చక స్వాములు సోమవారం నాడు పివో చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో జరిగే పోకల దమ్మక్క సేవా యాత్రలో పాల్గొనాలని అధికారికంగా అర్చక స్వాములు మంత్రోచ్ఛారణలతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలతో పాటు ఆహ్వానం పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి అనుగ్రహానికి పాత్రురాలు అయిన అభినవభక్త శబరి పోకల దమ్మక్క అని, ప్రత్యేకంగా పోకల దమ్మక్క యాత్రకు వివిధ గిరిజన గ్రామాల నుండి గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నందున సంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా, భక్తుల మనోభావాలను గౌరవిస్తూ ఘనంగా నిర్వహించాలని దేవస్థాన అధికారులకు సూచనలు చేశారు. ముఖ్యంగా ఆలయ ఆచారాలు, పూజా విధానాలు, ఉత్సవ కార్యక్రమాలు పురాతన సంప్రదాయాలకు అనుగుణంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా సేవ యాత్ర సమయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, దర్శన సౌకర్యాలు, శాంతి భద్రతలు, తాగునీరు, వైద్య సదుపాయాలు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున దేవస్థానం అధికారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ భవాని రామకృష్ణ, పర్యవేక్షకుడు శ్రీనివాసరెడ్డి, అర్చక స్వాములు విష్ణు, ఎస్ వి మదనమోహన్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన దర్బార్ లో ఉద్యోగాల కొరకు దరఖాస్తులు స్వీకరించబడవు.

– స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి, మాత్రమే దరఖాస్తులు స్వీకరించబడును ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి రాహుల్.



**భద్రాచలం జులై 27 మన మీ వార్త:** గిరిజన దర్బార్లో అర్జీదారులు ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించిన దరఖాస్తులు ఇవ్వకూడదని , స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి,స్వయం ఉపాధి పథకాలకు సంబంధించిన దరఖాస్తులను మాత్రమే గిరిజనులు అర్జీలు పెట్టుకోవాలని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ ఎస్ డి సి ఆనంద్ కుమార్ ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్ ఎడిఎంహెచ్వో సైదులు తో కలిసి వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో ఎక్కువ శాతం దరఖాస్తులు పోడు భూముల పట్టాల కొరకు, పోడు భూముల పట్టాలలో పేర్లు మార్పు కొరకు, రైతుబంధు రుణాల కొరకు, మీసేవ కేంద్రాలు నెలకొల్పుకొని జీవనోపాధి పెంపొందించుట కొరకు,గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం ఏర్పాటు కొరకు ,పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం కొరకు, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకొనుట కొరకు,జీవనోపాధి పెంపొందించుకోవడానికి సబ్సిడీ రుణాల కొరకు ,కిరాణా షాపులు ,ఫ్యాన్సీ స్టోర్లు పెట్టుకొని జీవించడానికి రుణ సౌకర్యం ఇప్పించుట కొరకు మరియు వ్యవసాయానికి సంబంధించి కరెంటు ,మోటారు ,బోరు ఇప్పించుట కొరకు, అలాగేపంట పొలాలలో సోలార్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు,కొత్తగా చేపల సొసైటీలు ఏర్పాటు కొరకు, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు పరిష్కరించుట కొరకు, గిరిజనులు దరఖాస్తులు సమర్పించారని అన్నారు. గిరిజనులు సమర్పించిన దరఖాస్తులను ప్రత్యేకమైన రిజిస్టర్లో నమోదు చేసి ,అర్హులైన ప్రతి గిరిజనులకు విడతల వారీగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించి, వారి జీవనోపాధికి తప్పకుండా కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సున్నం రాంబాబు, ఏపీవో పవర్ వేణు, పి వి టి జి అధికారి గన్యా నాయక్, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్ హౌసింగ్ ఏఈ హేమంత్ , మేనేజర్ ఆదినారాయణ ఐటీడీఏ లోని వివిధ విభాగాలకు చెందిన అధికారులు నరేందర్, లింగా నాయక్, ప్రమీల బాయ్, విజయ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సమతామూర్తిని కుటుంబసమేతంగా దర్శించుకున్న త్రిపుర బీజేపీ ఎంపీ బిప్లబ్ కుమార్ దేవ్

**రంగారెడ్డి** త్రిపుర మాజీ ముఖ్యమంత్రి, భారతీయ జనతా పార్టీ ఎంపీ బిప్లబ్ కుమార్ దేవ్ తన కుటుంబసమేతంగా విచ్చేసి శంషాబాద్ సమీపంలోని ముచ్చింతల్లో సమతామూర్తి (స్టాట్యూడ్ ఆఫ్ ఈక్వాలిటీ) ని దర్శించుకున్నారు. భగవద్రామానుజాచార్యుల పవిత్ర దివ్యమూర్తిని కుటుంబంతో సహా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, సమాజంలో సమత, సిద్ధాంతాలను పెంపొందించేందుకు రామానుజుల వారి బోధనలు ఎంతో దివ్యమైనవని కొనియాడారు. అనంతరం శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామివారిని బిప్లబ్ దేవ్ దంపతులు, కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్వామివారు మంగళాశాసనాలు చేసారు ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా జీయర్ స్వామివారి ద్వారా బిప్లబ్ కుమార్ దేవ్ అడిగి తెలుసుకున్నారు. సమతామూర్తి ప్రాంగణంలోని 108 దివ్యదేశాల ఆలయాలు, ప్రాంగణ విశేషాలను కుటుంబంతో కలిసి తిలకించి తన సంతోషాన్ని వ్యక్తం చేసిన ఆయన, భారతీయ సంస్కృతి, సనాతన ధర్మ వ్యాప్తికి చిన్న జీయర్ స్వామివారు చేస్తున్న సేవలకు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మై హోమ్ గ్రూప్ ఛైర్మన్ జూపల్లి జగపతిరావు , ఆశ్రమ ప్రతినిధులు మరియు ఇతర ముఖ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## ధరణి పోర్టల్... సర్కార్ సంచలన నిర్ణయం..

**హైదరాబాద్ :** ధరణి పోర్టల్ వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పోర్టల్ అమలు, టెండర్ ప్రక్రియ, డేటా భద్రత తదితర అంశాలపై సమగ్ర విచారణ నిర్వహించేందుకు డీజీ చారు సిన్హా నేతృత్వంలో ఏడుగురు సభ్యులతో కూడిన స్పెషల్ ఎంక్వైరీ టీమ్ ను ఏర్పాటు చేసింది. ధరణి పోర్టల్ రూపకల్పన నుంచి అమలు వరకు జరిగిన అన్ని ప్రక్రియలను ఈ బృందం క్షుణ్ణంగా పరిశీలించనుంది.ధరణి పోర్టల్ వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పోర్టల్ అమలు, టెండర్ ప్రక్రియ, డేటా భద్రత తదితర అంశాలపై సమగ్ర విచారణ నిర్వహించేందుకు డీజీ చారు సిన్హా నేతృత్వంలో ఏడుగురు సభ్యులతో కూడిన స్పెషల్ ఎంక్వైరీ టీమ్ ను ఏర్పాటు చేసింది. ధరణి పోర్టల్ రూపకల్పన నుంచి అమలు వరకు జరిగిన అన్ని ప్రక్రియలను ఈ బృందం క్షుణ్ణంగా పరిశీలించనుంది.

ముఖ్యంగా టెండర్ ప్రక్రియలో నిబంధనలు పాటించారా, వెండర్ ఎంపికలో ఏవైనా అక్రమాలు జరిగాయా అనే అంశాలపై లోతుగా విచారణ చేపట్టనుంది. అలాగే పోర్టల్‌లో భూముల వివరాల డేటా భద్రత, వ్యక్తిగత సమాచార గోప్యతకు సంబంధించిన ఉల్లంఘనలు జరిగాయా అనే కోణంలో కూడా ఆరా తీయనుంది. పోర్టల్ డిజైన్, సాంకేతిక లోపాలు, వాటి వల్ల ప్రజలకు లేదా ప్రభుత్వానికి ఎదురైన సమస్యలను కూడా పరిశీలించనుంది.అనధికార లావాదేవీలు, రెవెన్యూ నష్టానికి దారితీసిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్న ఎస్ఈటీ, ఈ వ్యవహారంలో విదేశీ సంస్థల ప్రమేయం ఉందా అనే కోణాన్ని కూడా పరిశీలించనుంది. విచారణలో వెలుగులోకి వచ్చే అంశాల ఆధారంగా బాధ్యులపై చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వానికి సమగ్ర నివేదిక సమర్పించనుంది. అవసరమైతే మధ్యంతర నివేదికలను కూడా అందజేస్తామని ప్రభుత్వం పేర్కొంది. ధరణి పోర్టల్‌కు సంబంధించిన వివాదాల నేపథ్యంలో ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రత్యేక విచారణకు రాష్ట్రవ్యాప్తంగా ప్రాధాన్యత ఏర్పడింది.

## సిరిసిల్లలో ఏఐ టీచర్



**సిరిసిల్ల :** తెలంగాణ విద్యారంగంలో మరో వినూత్న అడుగు పడింది. రాజన్న సిరిసిల్ల జిల్లా గీతానగర్ జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాష్ట్రంలోనే తొలి హ్యూమనాయిడ్ రోబో టీచర్ అందుబాటులోకి వచ్చింది. కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా ఈ రోబో టీచర్‌ను పాఠశాలకు బహుమతిగా అందించారు. బెంగళూరుకు చెందిన ఇండస్ సంస్థ రూపొందించిన ఈ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత హ్యూమనాయిడ్ విద్యార్థులతో నేరుగా సంభాషించడంతోపాటు.. వారు అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పడం.. పాఠ్యాంశాలను సులభంగా వివరించడం వంటి ప్రత్యేక సామర్థ్యాలను కలిగి ఉంది.ఈ హ్యూమనాయిడ్ రోబో టీచర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అత్యాధునిక టెక్నాలజీతో కూడిన బోధన అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ రోబో టీచర్‌ను విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆ హ్యూమనాయిడ్ రోబో టీచర్‌తో మాట్లాడేందుకు, సందేహాలు అడగేందుకు ఆసక్తి చూపగా.. కొత్త తరహా ఏఐ బోధన వారిని చాలా బాగా ఆకర్షించింది. విజువల్ ప్రజెంటేషన్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత సమాధానాలతో పాఠాలను మరింత సులభంగా అర్థం చేసుకునే అవకాశం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కూడా కార్పొరేట్, ఇంటర్నేషనల్ లెవల్ టెక్నాలజీ విద్యను చేరువ చేయడమే ఈ కార్యక్రమం లక్ష్యమని ఇండస్ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. శాస్త్ర విజ్ఞానం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ లెర్నింగ్‌పై విద్యార్థుల్లో ఆసక్తి పెంచేందుకు ఈ ప్రయోగం ఉపయోగపడుతుందని ఉపాధ్యాయులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో టెక్నాలజీ విప్లవానికి ఈ హ్యూమనాయిడ్ రోబో టీచర్ నాంది పలుకుతుందని.. భవిష్యత్తులో మరిన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఈ తరహా సదుపాయాలు విస్తరించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## బీమా అమలు చేయాలని బ్యాంక్ ఎదుట సింగరేణి రిటైర్డ్ కార్మికుల ధర్నా



తాండూర్ : మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ఎదుట సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు సోమవారం నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా నిర్వహించారు. యూనియన్ బ్యాంకులో ఖాతాలు కలిగి ఉన్న కోల్ మైన్స్ పెన్షన్ దారులకు 2024 ఒప్పందం ప్రకారం 70 ఏళ్లలోపు పెన్షనర్లకు రూ. 30లక్షల ప్రమాద బీమా. రూ. 10లక్షల సహజ మరణ బీమా కల్పించడంలో బ్యాంక్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజ్జెల్లి వెంకటయ్య మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా యూనియన్ బ్యాంక్ యజమాన్యం సింగరేణి రిటైర్డ్ బొగ్గు పెన్షన్ దారులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం, పది రోజుల్లోగా తమకు బీమా సౌకర్యం కల్పించకపోతే జిల్లా వ్యాప్తంగా కుటుంబాలతో సహా శాంతియుతంగా ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసం రాజయ్య, తగరం రాజన్న, తోటపెల్లి ఎల్లయ్య, దేవరకొండ మొగిలి, కే దుర్గా స్వామి, కే లక్ష్మి, ఎర్రయ్య, సీ రాయలింగు, ఎడ్ల గొంతయ్య, మాదారం, తాండూర్, తంగళ్ళపల్లి, కొత్తపల్లి, కొత్తగుడిసెలు వివిధ ప్రాంతాలకు చెందిన సింగరేణి రిటైర్డు కార్మికులు పాల్గొన్నారు.

# స్నేహ బంధం... మానవత్వం

- తోటి కానిస్టేబుల్ కుటుంబానికి ?1.49 లక్షల సాయం.
- తోటి మిత్రుడికి తోడుగా: '2007 బ్యాచ్' పోలీసుల ఉదారత!
- ఆపదలో ఆదుకున్న స్నేహం: దివంగత కానిస్టేబుల్ కుటుంబానికి పోలీసుల బాసట.



**భద్రాద్రి కొత్తగూడెం జులై 27 మన మీ వార్త:** విధి నిర్వహణలోనే కాకుండా తోటి ఉద్యోగి కష్టంలోనూ తామున్నామంటూ 2007 విడత (బ్యాచ్) ఆర్మ్డ్ రిజర్వ్ (ఏఆర్) పోలీసు సిబ్బంది తమ ఉదారతను చాటుకున్నారు. టేకులపల్లి మండలం, కుంటల గ్రామానికి చెందిన తౌలం నాగేశ్వరరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిల్లా ఏఆర్ కానిస్టేబుల్‌గా సేవలందిస్తూ, నెల రోజుల క్రితం తీవ్ర అనారోగ్య సమస్యలతో అకస్మాత్తుగా కన్నుమూశారు. ఈ విషాద వార్త తెలుసుకున్న ఆయన సహచరులు, 2007 విడతకు చెందిన తోటి కానిస్టేబుళ్లు వెంటనే స్పందించారు. నాగేశ్వరరావు కుటుంబానికి బాసటగా నిలవాలనే సంకల్పంతో తమ విడత సభ్యులందరి నుండి విరాళాలు సేకరించి, ?1,49,000/- (లక్షా నలభై తొమ్మిది వేల రూపాయల) ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు నేరుగా అందజేశారు. ఈ సందర్భంగా తోటి మిత్రులు మాట్లాడుతూ... "నాగేశ్వరరావు కర్తవ్య నిష్ఠ కలిగిన పోలీసు అధికారి మాత్రమే కాకుండా మంచి మనసున్న వ్యక్తి. ఆయన అకాల మరణం మా అందరికీ తీరని లోటు. ఎంత డబ్బు ఇచ్చినప్పటికీ ఆయన లోటును పూర్చలేము, కానీ వారి కుటుంబానికి మేమున్నామనే ధైర్యాన్ని ఇవ్వడానికే ఈ చిన్న సహాయం చేశాం" అని భావోద్వేగంతో తెలిపారు. ఆపదలో ఉన్న మిత్రుని కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందుకు వచ్చిన 2007 విడత మిత్రుల మానవతా దృక్పథాన్ని, బాధ్యతాయుతమైన ప్రవర్తనను జిల్లా పోలీసు ఉన్నతాధికారులు స్థానికులు విశేషంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో 2007 విడత మిత్రులు ఎం. చంద్రశేఖర్, శామ్, లక్ష్మణ్ స్వామి, వెంకటేశ్వర్లు, రామారావు, రమేష్, గోపాల్, శేఖర్ లతో పాటు సూర్యాపేట జిల్లా నుండి ప్రత్యేకంగా వచ్చిన కే. నాగరాజు, టీ. మధు మోహన్ ఇతర తోటి సిబ్బంది పాల్గొన్నారు.

# క్యూర్‌లో ఇళ్ల నిర్మాణ అడుగులు



**హైదరాబాద్ :** గ్రేటర్ హైదరాబాద్ క్యూర్ పరిధిలో ఇందిరమ్మ టవర్స్ పథకం సందేహాల నివృత్తికి హౌసింగ్ బోర్డు ఏర్పాటు చేసిన ప్రత్యేక కాల్‌సెంటర్ నంబరు 040-24603572ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. క్యూర్ పరిధిలో తొలి విడతగా 7680 ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని రూ.10 వేల దరఖాస్తు రుసుం యూపీఐ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా మాత్రమే చెల్లించాలని ఆయన స్పష్టం చేశారు. పారదర్శకంగా ఇళ్లు కేటాయిస్తామని.. ఎటువంటి రాజకీయాలకు తావుండదని మంత్రి స్పష్టం చేశారు.క్యూర్ పరిధిలో పేద, దిగువ మధ్యతరగతి ప్రజలకు అత్యంత ప్రతిష్టాత్మకంగా అందించనున్న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి ప్రజల్లోని సందేహాలను నివృత్తి చేసేందుకు హౌసింగ్ బోర్డు ప్రత్యేక కాల్‌సెంటర్ హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేసింది. హైదరాబాద్‌లోని హౌసింగ్ బోర్డు కార్యాలయంలో శనివారం రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ కాల్ సెంటర్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు గూడు కల్పించాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ ప్రాజెక్టును అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఈ పథకంపై ఎలాంటి గందరగోళం, అపోహలకు గురికావద్దని ఆయన స్పష్టం చేశారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరవేయాలనే ఉద్దేశంతోనే ఈ కాల్‌సెంటర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఆయన వెల్లడించారు.ఈ పథకానికి సంబంధించి దరఖాస్తు విధానం, అర్హతలు, అవసరమైన పత్రాలు, చెల్లింపుల ప్రక్రియ, ఇళ్ల కేటాయింపులపై పూర్తి అధికారిక సమాచారం కోసం ప్రజలు 040-24603572 నంబరును సంప్రదించవచ్చునని చెప్పారు. ప్రజలు మధ్యవర్తులను నమ్మకుండా నేరుగా ఈ కాల్ సెంటరుకు ఫోన్ చేయాలని మంత్రి కోరారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల మధ్య ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చునని చెప్పారు. దరఖాస్తుదారుల సౌకర్యార్థం ఈ కేంద్రాన్ని తెలుగు, హిందీ, ఇంగ్లిషు, ఉర్దూ నాలుగు భాషలలో అందుబాటులోకి తీసుకొచ్చారు. దీనివల్ల వివిధ ప్రాంతాలకు చెందిన నగర ప్రజలు తమకు నచ్చిన భాషలో అధికారులతో మాట్లాడి సమాచారం సేకరించడానికి వీలవుతుంది.క్యూర్ పరిధిలో మొత్తం లక్ష ఇళ్ల నిర్మాణ లక్ష్యంలో భాగంగా.. తొలి విడతగా 7680 ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అర్హులైన లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి సిఫారసులకు తావులేకుండా పారదర్శక విధానాన్ని అవలంబిస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ పథకం కింద దరఖాస్తు చేసుకునే ప్రజలు తాము ఏ నియోజకవర్గంలో నివాసం ఉంటున్నారో అక్కడే ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఒక కుటుంబం నుంచి కేవలం ఒక దరఖాస్తు మాత్రమే స్వీకరించబడుతుంది. నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి కచ్చితంగా ఒక ఫ్లాట్ మాత్రమే కేటాయిస్తారు.దరఖాస్తు సమయంలో చెల్లించాల్సిన రూ. 10 వేల మొత్తాన్ని కేవలం యూపీఐ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా మాత్రమే చెల్లించాలి. నకలీ దరఖాస్తులను నియంత్రించడానికి, ఆర్థిక లావాదేవీల్లో పారదర్శకతను పాటించడానికి ఈ డిజిటల్ విధానాన్ని తప్పనిసరి చేశారు. ఒకవేళ ఎవరికైనా ఇల్లు మంజూరు కాకపోతే ఎలాంటి కోతలు లేకుండా ఆ మొత్తాన్ని తిరిగి అదే ఖాతాకు వాపసు పంపిస్తారు. కాగా, ఈ కాల్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో హౌసింగ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి గౌతమ్, హౌసింగ్ బోర్డు సీఈ రమణారెడ్డి తదితర ఉన్నతాధికారులు పాల్గొని ప్రాజెక్టుకు సంబంధించిన విధివిధానాలను వివరించారు

కేటుగాళ్ల పట్ల జాగ్రత్త– సీపీ

హైదరాబాద్ క్యూర్ పరిధిలో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ టవర్స్ కేటాయింపు ప్రక్రియను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు అమాయకులను మోసం చేసే అవకాశం ఉందని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. లబ్ధిదారులు, సాధారణ ప్రజలు సైబర్ మోసాల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, రూ.10 వేల ముందస్తు డిపాజిట్ పేరుతో సైబర్ కేటుగాళ్లు నకిలీ కాల్స్, మెసేజ్‌లు పంపే ప్రమాదం ఉందని ఆయన స్పష్టం చేశారు. 'ఈ రోజే ఆఖరు తేదీ, వెంటనే చెల్లించకపోతే ఇల్లు రాదు' అంటూ ప్రజల్లో భయాందోళనలు సృష్టించి సులువుగా డబ్బులు గుంజడానికి నేరగాళ్లు ప్రయత్నిస్తారని తెలిపారు. అంతేకాకుండా.. వాట్సాప్ ద్వారా అపరిచిత లింకులు, ఏపీకే ఫైళ్లను పంపి మొబైల్‌ను హ్యాక్ చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. అలాంటి లింక్స్ అస్సలు ఓపెన్ చేయవద్దని చెప్పారు.అధికారిక ప్రభుత్వ వెబ్‌సైట్‌లను పోలి ఉండే నకిలీ వెబ్‌సైట్‌లను సృష్టించి అమాయకుల వ్యక్తిగత వివరాలను సైబర్ నేరగాళ్లు సేకరిస్తున్నారని సీపీ పేర్కొన్నారు. ఈ గృహనిర్మాణ పథకంలో దళారులకు, మధ్యవర్తులకు ఎలాంటి పాత్ర లేదని సజ్జనార్ స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆధార్ కార్డ్, బ్యాంక్ ఖాతా వివరాలు, పిన్, ఓటీపీలను అపరిచితులకు ఎవరికీ ఇవ్వకూడదని తెలిపారు. స్క్రీన్ షేరింగ్, రిమోట్ యాక్సెస్ యాప్‌లను ఇతరుల మాటలు నమ్మి మొబైల్‌లో ఇన్‌స్టాల్ చేయకూడదని హెచ్చరించారు. డబ్బులు రీఫండ్ పొందడానికి ఎప్పుడూ యూపీఐ పిన్ ఎంట్రీ చేయాల్సిన అవసరం ఉండదని స్పష్టం చేశారు. ఒకవేళ ఎవరైనా అజాగ్రత్త వల్ల సైబర్ మోసానికి గురైతే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ప్రజలకు సూచించారు.

# డ్రోన్ అకాడమీ...



**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం డ్రోన్ అకాడమీ ద్వారా డీజీసీఏ సర్టిఫైడ్ శిక్షణను అందిస్తోంది. ఈ కోర్సులు పూర్తి చేసిన వారికి ప్రభుత్వ గుర్తింపు ఉన్న సర్టిఫికెట్‌తో పాటు ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయి. : సినిమాల్లో కనిపించే అద్భుతమైన డ్రోన్ షాట్లు, రాజకీయ ర్యాలీల్లో తీసే ఏరియల్ వీడియోలు చూసి చాలా మంది డ్రోన్ ఎగరేయాలని అనుకుంటుంటారు. అయితే డ్రోన్‌ను ప్రొఫెషనల్‌గా నడపడం ఒక ప్రత్యేక నైపుణ్యం. అలాంటి వారికి తెలంగాణ ప్రభుత్వం డ్రోన్ అకాడమీ ద్వారా డీజీసీఏ సర్టిఫైడ్ శిక్షణను అందిస్తోంది. ఈ కోర్సులు పూర్తి చేసిన వారికి ప్రభుత్వ గుర్తింపు ఉన్న సర్టిఫికెట్‌తో పాటు ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయి. అయితే, ఆదాయం విషయానికి వస్తే.. డ్రోన్ పైలెట్ ఆదాయం మీరు ఎంచుకున్న రంగాన్ని బట్టి మారుతుంది. వేలల్లో నుంచి లక్షల్లో కూడా ఆదాయం లభిస్తుంది.డ్రోన్ అంటే కేవలం ఒకే రకం కాదు. వినియోగాన్ని బట్టి అనేక రకాల డ్రోన్లు ఉంటాయి. వాటి పనితీరు, వినియోగం, భద్రతా నియమాలు, ఆపరేషన్ విధానాలపై పూర్తి స్థాయి శిక్షణ ఇస్తారు. కోర్సు పూర్తయిన తర్వాత డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ నుంచి సర్టిఫికెట్ అందుతుంది. దేశంలో విమాన పైలెట్లకు కూడా ఇదే సంస్థ గుర్తింపు ఇస్తుండటంతో ఈ సర్టిఫికెట్‌కు మంచి ప్రాధాన్యం ఉంది.తెలంగాణ ప్రభుత్వం దీనికోసం ఒక వెబ్‌సైట్ తీసుకొచ్చింది. ఈ వెబ్ సైట్ లోకి వెళితే మీకు అందులో ఆప్షన్స్ వస్తాయి.

అందులో ఎన్ రోల్ ఆప్షన్ ఉంటుంది. దాని మీద క్లిక్ చేస్తే మీకు ఈ సంస్థ అందిస్తున్న కోర్సుల డిటెయిల్స్ కనిపిస్తాయి.

అందుబాటులో ఉన్న కోర్సులు..

డీజీసీఏ సర్టిఫైడ్ డ్రోన్ పైలెట్ ట్రైనింగ్ ఈ కోర్సులో చిన్న, మధ్య తరహా డ్రోన్లను సురక్షితంగా టేకాఫ్, ల్యాండింగ్, టర్నింగ్ చేయడం నుంచి పూర్తి స్థాయి ఆపరేషన్ వరకు నేర్పిస్తారు. డ్రోన్ పైలెట్‌గా కెరీర్ ప్రారంభించాలనుకునే వారికి ఇది ఉత్తమ కోర్సు.

**రెండు రోజుల డ్రోన్ వర్క్‌షాప్..**

ఇప్పటికే డ్రోన్ ఎగరేయడం తెలిసిన వారికి అడ్వాన్స్‌డ్ టెక్నిక్స్, కొత్త మోడళ్లపై అవగాహన కల్పించే శిక్షణ.వ్యవసాయ డ్రోన్ల ద్వారా పురుగుమందులు, ఎరువులు పిచికారీ చేసే విధానం నేర్పిస్తారు. డ్రోన్ ట్యాంక్ నింపడం, సమానంగా స్ప్రేయింగ్ చేయడం, సురక్షిత వినియోగంపై శిక్షణ ఉంటుంది.డ్రోన్ కెమెరా ద్వారా ప్రత్యక్షంగా పర్యవేక్షించే విధానం నేర్పిస్తారు. పోలీస్ శాఖ, రాజకీయ ర్యాలీలు, పెళ్లిళు ,, ఈవెంట్లు, వీడియో షూటింగ్‌లకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది.డ్రోన్ ద్వారా భూసర్వే, మ్యాపింగ్, డేటా విశ్లేషణ వంటి నైపుణ్యాలు నేర్పిస్తారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగం, ప్రభుత్వ సర్వేల్లో వీటికి మంచి డిమాండ్ ఉంది.వ్యవసాయ డ్రోన్లను అసెంబుల్ చేయడం, లోపాలు గుర్తించడం, మరమ్మతులు చేయడం వంటి సాంకేతిక శిక్షణ అందిస్తారు.డ్రోన్ రంగంలో అత్యధిక అవకాశాలు ఉన్న విభాగాల్లో డ్రోన్ మ్యాపింగ్ ఒకటి. భూముల విస్తీర్ణం, వ్యవసాయ క్షేత్రాలు, నిర్మాణ స్థలాల సర్వే, మ్యాపింగ్ వంటి పనులు ఇందులో భాగం. సాంకేతిక పరిజ్ఞానం, విశ్లేషణా నైపుణ్యం ఉన్న వారికి ఈ విభాగంలో మంచి ఆదాయం, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి